# ఉపాధ్యాయ అర్హత పరీక్ష - 2024 - జులై - తరచుగా అడిగే ప్రశ్నలు (FAQs )

**1.) జులై 2024 లో నిర్వహించే ఉపాధ్యాయ అర్హత పరీక్షకు ఎలా దరఖాస్తు చేసుకోవాలి ?**

జ ) APTET వెబ్సైట్ (cse.ap.gov.in )లో లాగిన్ అయ్యి పేమెంట్ గేట్ వే ద్వారా ఫీజు చెల్లించి ఆన్లైన్ లో దరఖాస్తు చేయాలి.

**2.) ఉపాధ్యాయ అర్హత పరీక్షకు దరఖాస్తు చేసుకోవడానికి ఆఖరు తేదీ ఎప్పుడు ?**

జ) తేదీ **03-07-2024 నుండి 03-08-2024** వరకు ఫీజు చెల్లించ డానికి మరియు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవడానికి గడువు వుంది. గడువు ముగిసిన తరువాత ఎలాంటి దరఖాస్తులు అనుమతించబడవు .

**3) APTET- పేపర్-1A రాయడానికి B.Ed వారికీ అర్హత ఉన్నదా ?**

జ ) లేదు. కేవలం D.Ed / D.El.Ed అర్హత కలిగిన వారు మాత్రమే APTET- పేపర్-1A పరీక్ష రాయడానికి అర్హులు.

**4) ఉపాధ్యాయ అర్హత పరీక్ష - 2024 - జులై పేపర్-2ఏ , 2బి పరీక్ష రాయడానికి అర్హత మార్కులు ఎంత ఉండాలి ?**

జ) OC అభ్యర్థులు గ్రాడ్యుయేషన్ లో 50% మార్కులు పొంది ఉండాలి . ఎస్సి / ఎస్ .టి / బి.సి /పి. హెచ్ అభ్యర్థులు గ్రాడ్యుయేషన్ లో 40% మార్కులు పొంది ఉండాలి.

**5) 2011 కు పూర్వం డిగ్రీ పూర్తి చేసిన వారికి పేపర్-2ఏ , 2బి పరీక్ష రాయడానికి అర్హత మార్కులు ఎంత ఉండాలి ?**

జ ) 2011 కు పూర్వం డిగ్రీ పూర్తి చేసిన OC అభ్యర్థులు గ్రాడ్యుయేషన్ లో 45% మార్కులు పొంది ఉండాలి . ఎస్సి / ఎస్ .టి / బి.సి /పి. హెచ్ అభ్యర్థులు గ్రాడ్యుయేషన్ లో 40% మార్కులు పొంది ఉండాలి.

**6) ఉపాధ్యాయ అర్హత పరీక్ష - 2024 - జులై సిలబస్ లో ఏమైనా మార్పులు చేశారా ?**

జ) 2024- ఫిబ్రవరి లో నిర్వహించిన ఉపాధ్యాయ అర్హత పరీక్ష కు సంబంధించిన సిలబస్ నే ప్రస్తుత పరీక్ష కు కూడా అమలుచేస్తున్నారు. సిలబస్ లో ఎలాంటి మార్పులు లేవు .

**7) ఉపాధ్యాయ అర్హత పరీక్ష - 2024 - జులై సిలబస్ గురించి వివరణ ఇవ్వగలరు ?**

జ) ఉపాధ్యాయ అర్హత పరీక్ష - 2024 - జులై కి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు 3 నుండి 9 తరగతుల వరకు ప్రస్తుత పాఠ్య పుస్తకాలు చదువవలెను. 10వ తరగతికి మాత్రమే పాతవి అనగా 2023-24 పాఠ్య పుస్తకాలు చదువవలెను.

**8.) ఉపాధ్యాయ అర్హత పరీక్ష - 2024 - జులై కోసం పేమెంట్ గేట్ వే ద్వారా ఫీజు ఎలా చెల్లించాలి ?**

జ ) అభ్యర్థులు తమ ఆధార్ నంబర్ కు లింక్ చేయబడిన బ్యాంక్ అకౌంట్ ద్వారా మాత్రమే పేమెంట్ గేట్ వే ద్వారా ఫీజు చెల్లించాలి . ఆన్లైన్ లో ఫీజు చెలించే సమయంలో కంప్యూటర్ / లాప్ టాప్ లలో ఇంటర్నెట్ స్పీడ్ చెక్ చేసుకోవాలి. మొబైల్ ఫోన్ల ద్వారా లేదా మొబైల్ యాప్ ల ద్వారా ఫీజు చెల్లించరాదు. దానివల్ల అమౌంట్ కట్ అవుతుంది కానీ పేమెంట్ విజయవంతం కాదు . ID జనరేట్ కావడంలో ఇబ్బందులు ఎదురవుతాయి.

**9.) ఉపాధ్యాయ అర్హత పరీక్షకు పేపర్ వారీగా ఫీజు చెల్లించడం ఎలా ?**

జ) **03-07-2024 నుండి 03-08-2024** వరకు ఫీజు చెల్లించడానికి గడువు వుంది. అభ్యర్థి తన విద్యార్హతలను బట్టి ఎన్ని పేపర్లు రాయదలుచుకుంటే ఒక్కొక్క పేపరుకు 750/- రూపాయాల చొప్పున ఫీజు చెల్లించాలి. అభ్యర్థులు ఎవరికీ ఫీజు మినహాయింపు లేదు.

**10) APTET- దరఖాస్తు నింపే సమయంలో అనేక సందేహాలు వస్తున్నాయి , ఏమిచేయాలి ?**

జ) అభ్యర్థులు దరఖాస్తు చేసే ముందు ఇన్ఫర్మేషన్ బులిటన్ లో ఇచ్చిన సమాచారాన్ని చదివి అర్థం చేసుకోవాలి . అభ్యర్థులకు ఎదురయ్యే సమస్యల పరిష్కారం కోసం కమిషనర్ -పాఠశాల విద్య కార్యాలయంలో ఏర్పాటు చేసిన సహాయ కేంద్రానికి ఫోన్ చేసి అవసరమైన సమాచారం పొందవచ్చు.
( హెల్ప్ లైన్ నంబర్లు :

**9505619127, 7995789286**
**8121947387 , 9963069286**
**8125046997, 9398810958**
**9398822554, 9398822618**
**7995649286, 6281704160**

అదే విధంగా అభ్యర్థులు తమ సందేహాలను grivances.tet@apschooledu.in మెయిల్ కు పంపి సమాధానలు తెలుసుకోవచ్చు .

**11) ప్రొఫెషనల్ కోర్సులలో ఫైనల్ ఇయర్ చదువుతున్న అభ్యర్థులకు ఉపాధ్యాయ అర్హత పరీక్ష - 2024 జులై పరీక్ష రాయడానికి అర్హత ఉన్నదా ?**

జ) D.El.Ed / B.Ed కోర్సుల లో ఫైనల్ ఇయర్/ ఫైనల్ సెమిస్టర్ చదువుతున్న అభ్యర్థులు ఉపాధ్యాయ అర్హత పరీక్ష - 2024 - జులై కు దరఖాస్తు చేసుకోవచ్చు.

**12) APTET పేపర్-1బి , 2బి పరీక్ష రాయడానికి అర్హత ఏమిటి ?**

జ ) స్పెషల్ ఎడ్యుకేషన్ లో D.El.Ed చేసిన వారు పేపర్ 1బి రాయడానికి , స్పెషల్ ఎడ్యుకేషన్ లో B.Ed చేసిన వారు పేపర్ 2బి రాయడానికి అర్హులు.

**13) స్పెషల్ ఎడ్యుకేషన్ లో D.El.Ed చేసిన వారు పేపర్ -1ఎ రాయడానికి , స్పెషల్ ఎడ్యుకేషన్ లో B.Ed చేసిన వారు పేపర్- 2ఎ రాయడానికి అర్హత ఉన్నదా ?**

జ) స్పెషల్ ఎడ్యుకేషన్ లో D.El.Ed చేసిన వారు పేపర్ 1ఎ రాయడానికి , స్పెషల్ ఎడ్యుకేషన్ లో B.Ed చేసిన వారు పేపర్ 2ఎ రాయడానికి అర్హత ఉన్నది. అయితే వీరు ఉపాధ్యాయులుగా నియమించబడిన తర్వాత NCTE ద్వారా 6 నెలల కోర్సు చేయవలసి ఉంటుంది .

**14) లాంగ్వేజ్ -1 / మీడియం ను ఎలా ఎంపిక చేసుకోవాలి ?**

జ) అభ్యర్థి 10వ తరగతి వరకు ఫస్ట్ లాంగ్వేజ్ గా ఏ భాషను చదివారో దానిని లాంగ్వేజ్-1 గా ఎంపిక చేసుకోవాలి. అభ్యర్థికి టెట్ ప్రశ్న పత్రం ఆ లాంగ్వేజ్ లోనే వస్తుంది.

**15)ఉపాధ్యాయ అర్హత పరీక్ష - 2024 - లో EWS వారికి పాస్ మార్కులలో మినహాయింపు వున్నాదా ?**

జ ) NCTE ఉత్తర్వుల ప్రకారం టెట్ పరీక్షలో EWS వారికి ప్రత్యేకంగా ఎలాంటి రిజర్వేషన్ లేదు. DSC కి మాత్రం రిజర్వేషన్ వర్తిస్తుంది . ఉపాధ్యాయ అర్హత పరీక్ష - 2024 - లో EWS అభ్యర్థులకు పాస్ మార్కులలో ఎలాంటి మినహాయింపు లేదు. OC అభ్యర్థుల మాదిరిగానే 60% మార్కులు అనగా 150 కి 90 మార్కులు పొందవలసి వున్నది.

**16) ఆన్లైన్ దరఖాస్తులో ఫోటోను ఎలా అప్లోడ్ చేయాలి ?**

జ) అభ్యర్థి స్పష్టమైన తన ప్రస్తుత ఫోటోను తెల్ల కాగిత మీద అంటించి దానికింద బ్లాక్ ఇన్క్ పెన్ తో సంతకం చేసి స్కాన్ చేయాలి. ఫైల్ సైజు 50 kb ని మించరాదు. ఒకవేళ ఎక్కువగా వున్నట్లైతే స్కానర్ సెట్టింగ్స్ అడ్జస్ట్ చేసుకుని ఫైల్ సైజు 50 kb ఉండేలా చూసుకోవాలి. తరువాత మాత్రమే అప్లోడ్ చేయాలి.

**17.) ఉపాధ్యాయ అర్హత పరీక్ష - 2024 లో పరీక్షా కేంద్రం ఎంపికలో ఎవరికి ప్రాధాన్యత ఇస్తారు ?**

జ ) పరీక్షా కేంద్రం కేటాయింపు First come first serve విధానంలో జరుగుతుంది. దివ్యంగులకు , గర్భవతులకు వారు కోరుకున్న మొదటి ప్రాధాన్యత కేంద్రాన్ని కేటాయిస్తారు. అభ్యర్థి దరఖాస్తులో ఇచ్చిన 6 జిల్లాల్లో తన ప్రాధాన్యత క్రమ ప్రకారం పరీక్షా కేంద్రం జిల్లాను ఎంపిక చేసుకోవాలి.

**18) ఆన్లైన్ దరఖాస్తులో ఎడిట్ ఆప్షన్ వుంటుందా ?**

జ) అభ్యర్థి తన దరఖాస్తును ఒకసారి సబ్మిట్ చేసిన తర్వాత ఎలాంటి ఎడిట్ ఆప్షన్ ఉండదు. కాబట్టి అభ్యర్థి ఆన్లైన్ లో దరఖాస్తును నింపిన తరువాత ప్రివ్యూ ప్రింట్ తీసుకోవాలి. అన్ని వివరాలు మరొక్కసారి సరిచూసుకుని సరిగా వున్నాయి అని నిర్ధారించుకున్న తరువాత మాత్రమే సబ్మిట్ చేయాలి. దరఖాస్తులో తప్పులకు అభ్యర్థిదే పూర్తి బాధ్యత.

**19.) ఉపాధ్యాయ అర్హత పరీక్ష - 2024 కు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు గతంలో రాసిన టెట్ పరీక్ష హాల్ టికెట్ వివరాలు నమోదు చేయవలెనా ?**

జ ) అభ్యర్థి గతంలో టెట్ పరీక్షలకు హాజరై వున్నట్లైతే, పాస్ / ఫెయిల్ తో సంబంధంలేకుండా టెట్ పరీక్షల హాల్ టికెట్ వివరాలు నమోదు చేయాలి.

**20) మొదటి సారిగా TET రాసే అభ్యర్థులు గతంలో రాసిన TET వివరాలు అనే అంశం దగ్గర ఏమి చేయాలి ?**

జ) మొదటి సారిగా TET రాసే అభ్యర్థులు గతంలో TET రాశారా అనే అంశం దగ్గర 'NO' పై క్లిక్ చేయాలి.

**21) ఒక అభ్యర్థి పేపర్ 1 ఏ , పేపర్ 2ఏ రెండింటికి దరఖాస్తు చేసుకోవచ్చా ?**

జ) అభ్యర్థికి D.El.Ed మరియు B.Ed అర్హతలు రెండూ వున్నట్లైతేనే పేపర్ కు 750/- చొప్పున రెండింటికి ఒకేసారి ఫీజు చెల్లించి పేపర్ 1 ఏ , పేపర్ 2ఏ లకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంటుంది.

**22) CBSE లో చదివిన అభ్యర్థులు లాంగ్వేజ్-1 / మీడియం ను ఎలా ఎంపిక చేసుకోవాలి ?**

జ) అభ్యర్థి CBSE లో చదివినట్లయితే 10వ తరగతి వరకు ఫస్ట్ లాంగ్వేజ్ గా ఏ భాషను చదివారో( HIndi /English ) దానిని లాంగ్వేజ్-1 గా ఎంపిక చేసుకోవాలి. అభ్యర్థికి టెట్ ప్రశ్న పత్రం ఆ లాంగ్వేజ్ లోనే వస్తుంది.

**23) అభ్యర్థులు దరఖాస్తును నింపడంలో ఇంటిపేరు , పుట్టిన తేదీ వివరాలను ఆధార్ కార్డు ప్రకారం నింపవచ్చా?**

జ) అభ్యర్థి ఇంటిపేరు , పుట్టిన తేదీ మొదలైన వివరాలను నింపేటప్పుడు 10వ తరగతి సర్టిఫికెట్ ప్రకారం నింపాలి. వివాహితలైన స్త్రీలు భర్త ఇంటిపేరు కాకుండా తమ సర్టిఫికెట్లలో ఏ వివరాలు ఉన్నాయో ఏవే నింపాలి.

**24) అభ్యర్థులు ఫీజు చెల్లించిన తరువాత ID నెంబర్ జనరేట్ అయినప్పటికీ దరఖాస్తు ఓపెన్ కావడంలేదు ఎందుకని ?**

జ) అభ్యర్థి పేమెంట్ గేట్ వే లో ఫీజు చెల్లించినప్పుడు పేమెంట్ సక్సెసఫుల్ అని స్క్రీన్ మీద డిస్ ప్లే అయితేనే దరఖాస్తు ఓపెన్ అవుతుంది. ID నెంబర్ కనిపించినా కూడా స్క్రీన్ బఫర్ అవుతుంటే పేమెంట్ సక్సెసఫుల్ కాదు. అందువల్ల అలాంటి ID తో అప్లికేషన్ ఓపెన్ కాదు. కాబట్టి అభ్యర్థులు నెట్ స్పీడ్ , సిగ్నల్ స్ట్రెంగ్త్ ఎలా ఉన్నాయో చూసుకుని ఆన్లైన్ పేమెంట్ చేయాలి.

---

**25) గతంలో అభ్యర్థులు హాజరైన TET పరీక్షల వివరాలు నమోదుచేయవలసిన అవసరం ఉందా ?**

జ) అభ్యర్థి గతంలో హాజరైన TET పరీక్షల వివరాలు ప్రస్తుతం నమోదుచేయవలసిన అవసరం లేదు .

**26) ఓపెన్ యూనివర్సిటీ లో చదివిన వారు TET పరీక్షకు దరఖాస్తు చేసుకోవచ్చా ?**

జ) ఓపెన్ యూనివర్సిటీ లో డిగ్రీ చదివి NCTE గుర్తింపు పొందిన రెండు సంవత్సరాల బ్యాచిలర్ ఆఫ్ ఎడ్యుకేషన్ అర్హత కలిగివున్నట్లైతే వారు టెట్ లో పేపర్-2 A రాయడానికి అర్హులు.

**27) C- TET ఉతీర్ణులైన అభ్యర్థులకు DSC లో వెయిటేజీ ఉంటుందా ?**

జ) AP TET మాదిరిగానే C- TET లో ఉతీర్ణులైన అభ్యర్థులకు కూడా DSC లో 20% వెయిటేజీ ఉంటుంది.

**28) పేపర్ -2 A లో ఇంగ్లీష్ లాంగ్వేజ్ ఎంపిక చేసుకున్న అభ్యర్థులకు అప్లికేషన్ లో లాంగ్వేజ్ -1 ఎలా ఎంపిక చేసుకోవాలి?**

**జ)**ఇంగ్లీష్ లాంగ్వేజ్ ఎంపిక చేసుకున్న అభ్యర్థులకు మీడియం అఫ్ క్వశ్చన్ పేపర్ ఎంపిక దగ్గర ఇంగ్లీష్ మాత్రమే ఉంటుంది. అప్లికేషన్ లో లాంగ్వేజ్-1 ఎంపిక చేసుకోవలసిన అవసరం లేదు . లాంగ్వేజ్ -1 విభాగం లో వచ్చే 30 ప్రశ్నలు కొరకు పరీక్షా సమయంలో కంప్యూటర్ స్క్రీన్ మీద

కనిపించే భాషలలో నుండి అభ్యర్థి తన ఫస్ట్ లాంగ్వేజ్ ని ఎంపిక చేసుకుని 30 ప్రశ్నలకు సమాధానాలు రాయాలి.

**28) TET అప్లికేషన్ లో తప్పులను ఎలా సవరించుకోవాలి ? ఎడిట్ ఆప్షన్ ఉంటుందా ?**

**జ)**అభ్యర్థి దరఖాస్తులో ఏవైనా తప్పులు చేసినట్లయితే డిలీట్ ఆప్షన్ ద్వారా సరిచేసుకోవచ్చు . ఈ సౌకర్యం తేదీ **16-07-2024** నుండి తేదీ **31-07-2024** వరకు అందుబాటులో ఉంటుంది . అభ్యర్థి తన అప్లికేషన్ మొత్తాన్ని డిలీట్ చేసి మరల అన్ని వివరాలను తప్పులు లేకుండా జాగ్రత్తగా నింపుకోవాలి. ఈ అవకాశం ఒక్కసారి మాత్రమే ఇవ్వబడుతుంది .

పేరు , పుట్టిన తేదీలలో తప్పులను సరిచేసుకోవడానికి పరీక్షాకేంద్రం దగ్గర నామినల్ రోల్స్ లో సరిచేసుకోవడానికి అవకాశం ఇస్తారు .

దరఖాస్తు లో నింపిన వివరాలను ప్రివ్యూ లో జాగ్రత్తగా సరిచూసుకుని అన్ని సరిగ్గా వున్నాయి అని నిర్థారించుకున్న తరువాత మాత్రమే సబ్మిట్ చేయాలి.